# మబ్బు విడిన జాబిల్లి

★



రచన: శ్రీ కె. ఓంశివ

పట్నం చివరలోవున్న కాలేజీ దగ్గరలోవున్న బస్ స్టాప్ అది. ఈ మధ్యనే వెలసిన క్రొత్తకాలనీ 'దివ్య నగర్' వాసులూ, బస్ కోసం అక్కడకే రావాలి. ఆ కాలనీలో ఇంచు మించుగా అంతా ప్రభుత్వ ఆఫీసులలో పనిచేస్తున్న వారే వుంటున్నారు. అంటే...ఒక మాటలో చెప్పాలంటే ఆఫీసియల్స్ వుంటున్నకాలనీ దగ్గరలోవున్న కాలేజీ బస్ స్టాప్ అది.

సాయం సమయం. అందంగావున్న ప్రకృతికి, అందం చిందే మగువలు...సీతాకోక చిలుకలా రక-రకాల వస్త్రాలతో మురిపిస్తున్న అమ్మాయిలు...మరింత అందం తెచ్చారనడానికి ఆ బస్‌స్టాప్‌ను చూస్తే, ఎవరయినా చెబుతారు. అందం ఎక్కడ వుంటే. అక్కడ ఆరాధించే వాళ్ళు... అవకాశం వుంటే, ఆస్వాదించే వాళ్ళూ...రక-రకాలుగా మురిసే వాళ్ళూ...చెరిపే వాళ్ళూ...ఉంటారనడానికి నిదర్శనం. ఆ స్టాప్‌లో నుంచొని, ఫోజులు కొడుతూ... కామెంట్స్ రువ్వే ఆ కుర్రకాకీ నిదర్శనం. చూడండి - అక్కడ ఎంత గందరగోళంగా వుందో!

వయస్సు తెచ్చిన వేడి...ఆనందమయిన తీపి గుర్తులు మిగుల్చుకుందామన్న ఆతృత...పెద్దవాళ్ళం అయ్యామన్న విషయం పది మందికి తెలపాలన్న తలంపు...ప్రపంచంలో మనకి ఏమి బాదర బందీలు లేవన్న ఆత్మ వంచన... అమ్మాయిలను ఆకర్షించాలన్న తపన...అక్కడ కుర్ర వాళ్ళ భావన తెలిపే విధంగా ఆ కామెంట్స్...చూడండి - ఎలా పేలుతున్నాయో! వారు ఎదిగిన విషయానికి గుర్తేమో! చిన్నా-పెద్ద తారతమ్యం లేకుండా, ఆడవాళ్ళు అన్న వాళ్ళందరినీ ఎలా టీజ్ చేస్తున్నారో...!

'ఆ ఆంటీ అందం—ఆహా—బ్రహ్మ మరీ రసికుడోయ్! చూడు - ఆ సైజులు—' అంటూ పచ్చిగా తాగిన నిషా ఎక్కుతున్నదనడానికివి నిదర్శనంగా తూలిపోయి తమాయించుకుంటూ అంటున్నాడు, నూనూగు మీసాల ఒక యువకుడు, మరొకవితో—

ఎదురుగా ఇద్దరు మధ్యవయస్సు వనితలు వస్తున్నారు. వాళ్ళని చూస్తూ—ఇంకొకడు మరీ రెచ్చిపోయాడు. ఏదో మళ్ళీ మొదలెట్టాడు

వచ్చిన వనితలు-వీళ్ళను చూడలేదు. ఏదో ఆతృతతో ఉన్నట్టున్నారు. ముఖాలు కాస్త కమిలి—విచారాన్ని వ్యక్త పరుసూ—కందిన కలువలలా వున్నారు.

తెలుగు పాండిత్యం తనలో జీర్ణించుకున్న యువకుడు' వాళ్ళను ప్రౌఢాంగనలు అంటూ—ఒక వల్గర్ పద్యం. పాటలా అందుకున్నాడు వీళ్ళ మాటలు వాళ్ళకి వినిపించే దూరంలో వున్నా, వీళ్ళను పట్టించుకోలేదు వాళ్ళు!

ఆ మిత్ర త్రయంలో ఒక అందమయిన బాలుడూ

వున్నాడు. వాసూ నిషాతో తానమాడుతూ-ఉషా కిరణాల రిఫ్లక్షన్‌తో మరింత ఎర్రబారిన వదనంతో వెలుగుతున్నాడు.

పశ్చిమ కనుమలలోకి సూర్యుడు జారుకుంటున్నాడు నెమ్మది-నెమ్మదిగా! సంధ్య, చీకటి చీర సింగారించుకుంటుంది. బస్ జాడ కనుచూపు మేరలో లేదు. మగువుల చిరాకు. కుర్రాళ్ళ హుషార్ అదంతా ఒక కోలాహలంగా వుంది బస్ స్టాప్! ఎవరూ, ఎవరినీ పట్టించుకోవటం లేదు. ఎవరి బాధలో వాళ్ళు వున్నారు.

రవి నిషాలో పూర్తిగా మునిగాడు, సూర్యుడు పశ్చిమాన పూర్తిగా మునిగినట్టే! తనకున్న తెలుగు పరిజ్ఞానం-బూతులతో పరిపక్వం చెందినట్లుగా, అశుగా బూతులు,

(19వ పేజి తరువాయి)

ఆయనకి తాగుడు అలవాటు వున్నా మీ అంత దారుణం కాదండీ! వేళకి యింటికి వస్తారే తప్ప, మీలా సారా దుకాణంలో కాపురం పెట్టరు. మీరూ సవ్యంగా వుంటే మన పరిస్థితి ఇంత అధ్వాన్నంగా తయారయ్యేది కాదు. భర్త సహకారం లేకపోతే, యింట్లో భార్య మాత్రం ఏం చేయగలదు చెప్పండి? మీరు ఎక్కువగా తాగటం వల్లే కదా ఫ్యాక్టరీనుండి రెండు మూడు సార్లు తీసేసారు. అయినా మీరు మారలేదు. ఇంటి పరిస్థితి చూడలేకనే నేనీ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది.' చీర కొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది.

'నువ్వు పని మానెయ్యి జానకీ! నేనూ తాగుడు మానేస్తాను. నువ్వు అడ్వాన్సుగా తీసుకున్న పాతిక రూపాయలు తిరిగి ఇచ్చెయ్యి.' భార్య వంక అభిమానంతో చూస్తూ అన్నాడు రాఘవులు.

'మీరు నోటితో చెప్పటం కాదు. చేతల్లో చూపించండి. అంతవరకూ నేను పని మనిషిగానే వుంటాను.'

'నిజం...నీమీద వొట్టు! ఈరోజునుంచే తాగుడు మానేస్తాను.'

'భగవంతుడా...మా సంసారాన్ని ఇప్పటినుండైనా సరియైన మార్గంలో నడిపిస్తే అదే చాలు!' మనస్సులో అనుకుంది జానకి.

*

పద్యాలలో పేలుతున్నాడు. ఈ మిత్ర త్రయం బాధ పడలేక దూరంగా జరిగారు, ఆ మధ్యవయస్సు యువతుల వెనక చూడకుండానే!

రవిత్రయం వాళ్ళవైపే అడుగులేసారు.

బ్రహ్మవర్చస్సు, మొహంలో తాండవిస్తున్నా నిషా ఉషారు, దిగజారుస్తున్న ఆరవి, ఒకప్పుడు చాలా బుద్ధిమంతుడు!

... ... ...

రవి, సోమశర్మగారి ముద్దుల బిడ్డ. తొలిసూరి పంట సోమశర్మ. ఆ పల్లెకి, పౌరహిత్యం—పాండిత్యములలో మకుటంలేని మహారాజు. అతనంటే-అతని మాటంటే—ఆ పల్లెప్రజకు ఎనలేని గురి! బ్రాహ్మణులకే బ్రహ్మ!

అతను, తన కొడుకుకు యిచ్చిన శిక్షణ తెలుగు పరిజ్ఞానం ఎలాంటి వారికయినా ఆదర్శం అంటారు, ఆ జనం! అతను ముక్కోపి! కొడుకును క్రమ శిక్షణతో పెంచినందుకు తెగ మురిసి పోతారాయన! వాళ్ళ ఊరిలో ఉన్న హైస్కూల్ మొత్తానికి ప్రథముడుగా...ఆ మాటకు వస్తే—ఆ జిల్లాకు కూడా ప్రథముడుగా వచ్చిన రవి గొప్పతనానికి తనే కారణం, అని మురిసి పోతారాయన!

అలా ఎదిగిన రవి, ఒక శుభ ముహూర్తాన పట్నంలో ఉన్న కాలేజీలో అడుగిడ్డాడు. అంతవరకూ, తన పల్లె సరిహద్దులు తప్ప మరొక ఊరు కూడా తెలియని రవికి, ఆ పట్నం—పట్నం చదువు, ఎంతో ఆకర్షించింది.

తండ్రి నేర్పిన విధానాలకి-ఆ పట్నం పోకడలకి ఎంతో వ్యత్యాసం కనిపించింది. సంధ్య వార్చడం—పూజా పునస్కారాలతో - విభూది రేఖలతో వెలుగుతున్న తనని, వింతగా చూస్తూ - వెక్కిరించే వారు, చాలా మంది స్నేహితులు.

అవీగాక, రాకింగ్—హాస్టల్ వాతావరణం—అంతా అతని నడవడిని చాలా మార్చేసాయి. మొదటిలో, ఒక విధమయిన మానసిక సంఘర్షణకి గురి అయి, చాలా బాధ పడేవాడు! అదిగో—సరిగ్గా ఆ సమయంలోనే, ఒకరిద్దరు మిత్రులు కలిసారు.

మెత్త—సున్నితంగా...అందంగా మాట్లాడుతూ—

తమ వైపుకు తిప్పుకున్నారు. ఇప్పుడు వారితోనే లోకం! అంతా ఒకే రూములో వుంటున్నారు.

వ్యసనాలు అంత తొందరగా నేర్చుకునేవి ఏమీ వుండవేమో ప్రపంచంలో! సప్త వ్యసనాలలో-వ్యభిచారం తప్ప-అంటే మానసిక వ్యభిచారం వుందనుకోండి. అది వేరే విషయం! మిగతా వాటికి అలవాటు పడ్డాడు రవి!

గాయత్రీ మంత్రోచ్చారణతో మొదలయ్యే అతని ప్రొద్దు—బెడ్ కాఫీతో మొదలై—సిగరెట్టుతో శ్రీకారం చుడుతుంది. సంధ్య వార్చటంలేదు సరికదా. సంధ్య అంటే ఏ అమ్మాయి అంటాడు యిప్పుడు! సావాస దోషం—పరిస్థితుల ప్రభావం—విచ్చల విడితనం—పంజరం విడినట్టుగా ఫీల్ అవుతున్న అతనిని—ఎవరూ ఊహించని రీతిలో మార్చేసాయి!

అమ్మాయిల వేట-అమ్మాయిలతో ఆట—ఒక విధంగా చెప్పాలంటే—ఆడవాళ్ళు ఏ వయసయినా, ఏడిపించటం - ఒక హాబీగా మొదలై, ఒక వ్యసనంగా మిగిలింది వాళ్ళకి!


ఈ దౌర్భాగ్య స్థితి కలగడానికి కారణం - ఆదే ఆడవాళ్ళని ఏడిపించడానికి, వాళ్ళని యిబ్బంది పరచడానికి, కారణాలు ఎన్నో వున్నా, అదొక క్వాలిఫికేషన్‌గా ఇప్పటి యువతరం భావించటం. ఒక దౌర్భాగ్యమయిన విషయం!

సాయంత్రం మందుతో విందు వాళ్ళకి! ఆ తరువాత బస్ స్టాప్‌లో గోల—కామెంట్స్ మామూలే!

ఇంటికి మాత్రం రెగ్యులర్‌గా ఉత్తరాలు వెడుతుంటాయి. ఇంటిదగ్గర నుంచి డబ్బు అందుతూనే వుంటుంది. పెద్దవాళ్ళు వచ్చే టైముకి వీళ్ళంత బుద్ధిమంతులు ప్రపంచంలో వుండరు.

ఆ యువతుల వెనక్కు వెళ్ళి పనిగట్టుకొని, పరుష పదజాలంతో బాధ పెడుతూ-పైశాచిక ఆనందం అనుభవిస్తున్నారు, ఆ మిత్ర త్రయం!

అసలే ఏదో విషయమై కలవరపడి, అదిరి బాధ పడి వున్న ఆ మధ్యవయస్సు మగువలు ఈ వెధవల వాక్ బాణాలను సహించలేక, చిరాకుగా వెనక్కు తిరిగారు. అంతే! అదిరిపోయారు. నోట మాట రాక, బొమ్మలై నిలుచుండి




పోయారు! అందులో ఒక ఆమె తేరుకొని, రవి చెంప మీద ఛెళ్ళుమనిపించింది. అంతే! మనవాడికి ఒక్కసారిగా తల తిరిగింది. ఇహంలోకి వచ్చి పడ్డాడు.

ఎదురుగా విల్చున్న తల్లిని, పిన్నిని చూచి నోట మాట రాక, కాళ్ళమీద పడ్డాడు! రేవతి తిన ఆ మాతృ హృదయ వికార జలజమయిన నేత్రాలను చూచి, చలించి పోయాడు. కళ్ళు వర్షిస్తున్నాయి ధారగా!

అసలు జరిగిందేమిటంటే-వాళ్ళ బంధువులలో ఒకరికి బాగుండకపోతే, ఆసుపత్రిలో జాయిన్ చేశారు. వాళ్ళని చూడడానికి, రవి పిన్ని ఆరోగ్యరీత్యా బాగోక, చూపించడానికి పట్నం వచ్చారు వాళ్ళ అమ్మ, పిన్నీ! పని అయిన తరువాత రవిని చూచి తిరిగి వెళ్ళాలని నిశ్చయించుకొని, వాళ్ళ రూమ్ వెళ్ళే, రూమ్‌లో లేక తిరిగి వెళ్ళాలని బస్ స్టాప్‌కు వచ్చారు.

వాళ్ళను మందు పుచ్చుకొని, మత్తులో ఊగిస లాడుతున్న రవి బృందం గుర్తించక, మామూలు అలవాటుగా ఏడ్పించాలని ప్రయత్నించారు.

అప్పుడు జరిగిందిది

నోట మాటరాక, ధారగా వర్షిస్తున్న నేత్రాలకు - మత్తు తెరలు తొలగిపోయాయి! 'స్నేహితులకు' ఒక నమస్కారం పెట్టి, ఆ మాతృమూర్తులతో కదిలాడు రూమ్ వైపు.

అప్పటికి పూర్తిగా కమ్మిన చీకటి తెరలను చీల్చడానికన్నట్టుగా వేధి దీపం వెలిగింది. మబ్బులమాటున బందీ అయిన జాబిల్లి - మబ్బు విడి బయటకు వస్తున్నాడు, నెమ్మదిగా!